తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం,09.11.2024 | పేజీలు : 08
Follow :

# శరవేగంగా ధాన్యం కొనుగోళ్లు


**ఇప్పటివరకు 65 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ..**

**రైతులకు 48 గంటల్లోపు బిల్లుల చెల్లింపులు: కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



ఎడపల్లి, నవంబర్ 8 ( జనంసాక్షి ) : జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ శరవేగంగా జరుగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఇప్పటికే 65 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేశామని వెల్లడించారు. ఎడపల్లి మండలం ఠానాకలాన్, నవీపేట మండలం అభంగపట్నం గ్రామాలలో సహకార సంఘాలు, ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరణ జరిగింది, ఎన్ని ట్యాబ్ ఎంట్రీలు పూర్తయ్యాయి, గన్నీ బస్తాలు, లారీల కొరత ఏమైనా ఉందా అని కేంద్రాల నిర్వాహకులను ప్రశ్నించగా, ఎలాంటి సమస్యలు లేవని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, ప్రతి రోజు ఒక్కో కేంద్రం నుండి కనీసం నాలుగు నుండి ఐదు లారీల లోడ్ ల చొప్పున ధాన్యం నిల్వలు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు పంపించాలన్నారు. అకాల వర్షాలు వంటివి లేకుండా వాతావరణం పూర్తిస్థాయిలో అనుకూలంగా ఉన్నందున ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం

మిగతా 2లో..



## సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన మంత్రి శ్రీధర్ బాబు శుభాకాంక్షలు

**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పుష్పగుచ్చాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతోపాటు మరో మంత్రి పొన్నం ప్రభాకర్, అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రామగుండం, మంచిర్యాల ఎమ్మెల్యేలు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయిపోటీలకు పారమిత విద్యార్థులు

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 08 (జనంసాక్షి) :ఈ నెల 9, 10 వ తేదీలలో తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆద్వర్యంలో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా, శ్రీ విజ్ఞాన భారతి పాఠశాల తూంకుంటలో జరగనున్న 68 వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్ -14 (బాలుర) చెస్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 7 వ తరగతి విద్యార్థి కశ్యప్ ఎంపికైనారు. అదేవిధంగా ఖమ్మం జిల్లా కల్లూరు లో జరగనున్న 68 వ తెలంగాణ రాష్ట్రస్థాయి

మిగతా 2లో..





## నగరంలో మున్సిపల్ కమిషనర్ పర్యటన

**పారిశుధ్య పనులు, కుల గణన సర్వేపై తనిఖీ**



**కరీంనగర్ ప్రతినిధి, నవంబర్ 08 (జనంసాక్షి):** ఎన్యూమరేటర్లు చేస్తున్న సర్వే, స్టిక్కరింగ్ విధానం, సర్వేపై ప్రజల స్పందనతో పాటు పారిశుద్ధ్య పనులపై కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ శుక్రవారం నగరంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. పలు ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య పనుల పై సానిటేషన్ అధికారులు సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కుల గణన సర్వేను తనిఖీ చేశారు. నగర వ్యాప్తంగా డివిజన్ వారిగా జరుగుతున్న కుల గణన సర్వేను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కులగణన సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్ల వద్దకు వెళ్లి స్వయంగా సర్వే జరుగుతున్న తీరు, ఈబిలు నమోదు చేస్తున్న వివరాలు, స్టిక్కరింగ్ విధానం, సర్వే పై ప్రజల్లో అవగాహన,

మిగతా 2లో..



## ఓటు నమోదు చేసుకున్న పట్టభద్రులకు ధన్యవాదాలు

**ఎమ్మెల్సీ అభ్యర్థి రవీందర్ సింగ్**

కరీంనగర్ ప్రతినిధి, నవంబర్ 08 (జనంసాక్షి): ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఓటు నమోదు చేసుకున్న పట్టభద్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు శుక్రవారం పూడూరు లో పలు విద్యాసంస్థలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ప్రచారం భాగంగా మాజీ మేయర్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ కొందరు కేవలం తమ వ్యాపారాల కోసం మాత్ర మే రాజకీయాల్లోకి వస్తున్నారు కానీ నేను మాత్రం విద్యార్థి దశనుండి పేద బడుగు బలహీన వర్గాల కోసం పనిచే స్తున్నాను కౌన్సిలర్గా, కార్పోరేటర్ గా, మేయర్ ఎప్పుడూ అవకాశం వచ్చిన ప్రజలకు దగ్గర ఉండి కావల్సిన మౌలిక వసతుల కల్పన కోసం పని చేశానని అన్నారు. కరీంనగర్ ప్రజల కోసం రూపాయి పథకాలు రూపొందించడం జరిగిందని వారు అన్నారు. ఇప్పుడు నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఈ నాలుగు జిల్లాలో ఉన్న పట్టభద్రులకు కేవలం ఒక్క రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్ పథకం తీసుకువస్తాను అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, జిల్లా నాయకురాలు స్రవంతి, పుర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## సదర్ సయ్యాట విజయవంతం

**ముస్తాబాద్‌లో ఘనంగా కార్యక్రమం**



ముస్తాబాద్ నవంబర్ 8 (జనంసాక్షి) ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక తెలంగాణ చౌక్ వద్ద నిర్వహించిన సదర్ సయ్యాట ఉత్సవాన్ని విజయవంతం ముస్తాబాద్ శ్రీ కృష్ణ యాదవ యువ సేన సభ్యులు యాదవులు సదర్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడంజరిగింది రాత్రి 9 గంటల వరకు నిర్వహించారు . యాదవుల సాంస్కృతిక ప్రతీక.సదర్ సయ్యాట రెండు దున్నపోతులు. పోతరాజులు విన్యాసాలు. చాలా అద్భుతంగా చూపించారు పాడిపంటలు చక్కగా ఉండాలని గోవులను పూజించి, దున్నపోతులను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి విన్యాసాలు నిర్వహిచరు. పోతురాజుల విన్యాసాలు కూ డా ఆకర్షణీయంగా ఉన్నాయి.

మిగతా 2లో..

## ప్యాక్స్ ద్వారా రైతులకు మెరుగైన సేవలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,నవంబర్ 08(జనంసాక్షి) :** జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నూతన వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు అన్ని రకాల సేవలు అందించడం కోసం ప్రాథమిక సహకార సంఘాల (ప్యాక్స్) జిల్లాలోని ప్రతి గ్రామం మండలం కవర్ అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. మన జిల్లాలో ఉన్న 20 ప్యాక్స్ కు అదనంగా మరో 5 నుంచి 7 ప్యాక్స్ ఏర్పాటు చేయాలని, వీటి ద్వారా రైతులకు అన్ని రకాల సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్యాక్స్ ద్వారా రైతులకు దీర్ఘకాలిక స్వల్పకాలిక రుణాలతో పాటు అవసరమైన ఎరువులు విత్తనాలు అమ్మకం వారి ధాన్య సేకరణ బంగారు రుణాలు, ఇతర సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలోని ఎలిగేడు చిన్న కాల్వల ప్యాక్స్ పరిధిలోని జన ఔషధ కేంద్రాలను నిర్వహించేందుకు రిజిస్ట్రేషన్ చేయించాలని, జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఎఫ్.సి.ఎస్ అనుకూలంగా ఉన్నచోట డైరీ కార్పొరేటర్ సొసైటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డైరీ కార్పొరేటు సొసైటీలో ఏర్పాటుకు సంబంధించి ఎలాంటి ఆర్థిక సహకారమైన నాబార్డు ద్వారా అందించాలని డిడిఎం నాబార్డ్ ను ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు గోదాములు, కోల్డ్ స్టోరేజీ, రైస్ మిల్లుల ఏర్పాటుకు ముందుకు వస్తే అవసరమైన సంపూర్ణ సహకారం అందజేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, డిడిఎం నాబార్డ్, జిల్లా మత్స్యశాఖ అధికారి లీడ్ బ్యాంకు మేనేజర్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పలువురికి శిక్షలు

**ట్రాఫిక్ సిఐ బి అనిల్ కుమార్..**

పెద్దపల్లి (జనంసాక్షి):మద్యం సేవించి వాహనాలు నడిపిన మందుబాబులకు పెద్దపల్లి న్యాయమూర్తి మంజుల తీర్పు నిచ్చారు. శుక్రవారం వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి పట్టుబడ్డ 20 మందిని పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు స్థానిక కోర్టులో హాజరు పరిచారు. వారిని విచారించిన న్యాయమూర్తి మంజుల 20 మందికి 23 వేల రూపాయల జరిమానా విధించినట్లు పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ బి అనిల్ కుమార్ తెలిపారు. అత్యధికంగా మద్యం సేవించి వాహనం నడిపిన కమాన్ పూర్ కు చెందిన ఓ వ్యక్తికి 500/- రూపాయల జరిమానా తో పాటు సామాజిక సేవలో భాగంగా రెండు రోజులపాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని తీర్పునిచ్చినట్లు తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని న్యాయమూర్తి సూచించారని తెలిపారు.

## విద్యాశాఖ అధికారికి సన్మానం



**బోధన్, (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అశోక్ ను శుక్రవారం తెలంగాణ ఆర్ట్, క్రాఫ్ట్ ఇన్స్ ట్రక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు టీ.కేశవకుమార్, జిల్లా అధ్యక్షులు లింబూరి లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే నిజామాబాద్ డీఈఓగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగ తెలంగాణ ఆర్ట్,క్రాఫ్ట్ ఇన్స్ ట్రక్టర్స్ అసోసిరేషన్ ఆధ్వర్యం లో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ఎస్ఎస్ ఏ ఉద్యోగులుగా పీటీఐ ల సమస్యలను పరిష్కరించాలని, వేతన పెంపుకు కృషి చేయాలని డీఈఓకు విన్నవించారు.

## టెట్ పరీక్ష ఫీజు పెంపు.. ప్రభుత్వం పునరాలోచన చేయాలి

**బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్.**



**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన టెట్ నోటిఫికేషన్ సందర్భంగా పరీక్షా ఫీజు రుసుం ను భారీగా పెంచిందని, ఇది సమంజసం కాదని, పరీక్షా ఫీజు విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఎంతోకాలంగా టెట్ పరీక్ష షెడ్యూల్ కోసం అభ్యర్థులు నిరీక్షిస్తున్నారని, ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన పరీక్ష ఫీజులను పెంచి అభ్యర్థులను ఇబ్బంది గురి చేయడం భావ్యం కాదన్నారు. లక్షలాదిమంది నిరుపేద అభ్యర్థులు పెంచిన పరీక్ష రుసుమును చెల్లించలేని స్థితి ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరీక్షా ఫీజు విషయంలో పునరాలోచన చేసి అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి చేరాలి

జుక్కల్/మద్నూర్ (జనంసాక్షి):మద్నూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం పాఠశాలలో గురువారం నాడు సర్ సీవీ రామన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సి వి రామన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు నాంపల్లి మల్లేశం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌతిక శాస్త్రంలో రామన్ ఎఫెక్ట్ కనుగొని నోబెల్ బహుమతి అందుకున్నారని తెలిపారు. రచ్చ శివకాంత్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ డైరీ కాలుష్యంపై చర్యలు తీసుకోండి

**తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారికి కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ వినతి**



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 08 (జనంసాక్షి)** తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారికి హైద్రాబాద్ లో కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ నుండి వెలువడుతున్న వాయు, జల కాలుష్య నియంత్రణకై 16వ డివిజన్ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ , ప్రజలతో కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. గత దశాబ్ద కాలం నుండి కరీంనగర్ డైరీ నుంచి వెలువడుతున్న వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు దాని పరిసర ప్రాంతాల్లోని భూమిలో కలువడం, ప్రొక్లైన్తో గోతి తీసి పాతి పెట్టడం వల్ల భూగర్భ జలాలు తీవ్రంగా కలుషితం కావడం తద్వారా ఆరోగ్య సమస్యలు, చర్మ వ్యాధులు వస్తున్నాయని చిన్నపిల్లలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని ఇంటిలోని వంట సామాన్లు, గేట్లు సైతం తీవ్రంగా దెబ్బ తింటున్నాయని అన్నారు. ఈ కాలుష్యం కారణంగా ఆ ప్రాంతంలోని బోరు నీళ్ల టి.డి.ఎస్ 3500 గా ప్రమాద స్థాయిలో ఉందని బోరు నీళ్లు తాగునీటి అవసరానికి, వ్యక్తిగత అవసరానికి వాడుకోవడానికి ఏమాత్రం అనువుగా లేవన్నారు. డైరీ నుంచి వెలువడే వ్యర్థాల నుండి విపరీతమైన దుర్వాసన వెలువడుతుందని దుర్వాసన పద్మానగర్ మొదలుకొని, రాంనగర్, మంకమ్మ తోట దాదాపు రెండవ టౌన్ పోలీసు స్టేషన్ వరకు వ్యాపించి, జనాలకు శ్వాస తీసుకోవడం కష్టతరమవుతున్నదన్నారు. పిల్లలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అంతేకాకుండా డైరీ చిమ్నీ నుండి దట్టమైన పొగలు వస్తున్నాయని ఆ పొగ నుండి వెలువడిన బూడిద గాలిలో కలిసి అన్ని దిశల్లో ప్రయాణించి ఇళ్ల స్లాబుల పైన ఇళ్లలోకి గాలి ద్వారా వస్తూ పేరుకుపోతున్నదని వాటి ద్వారా శ్వాసకోశ ఆరోగ్య సమస్యలు అస్తమా, ఊపిరితిత్తుల సమస్యలు, చిన్న పిల్లలలో చాలా అధికంగా వస్తున్నాయన్నారు. మా సమస్యలను పూర్తిస్థాయిలో అర్థం చేసుకుని, సమస్యలపై తక్షణం స్పందించి డైరీ నుంచి వెలువడే వ్యర్థాలు భూమిలో, నీటిలో గాలిలో కలవకుండా, అలాగే డైరీ నుంచి వస్తున్న దుర్వాసనను పూర్తి స్థాయిలో నియంత్రించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా డైరీ యాజమాన్యాన్ని ఆదేశించాలని తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారిని 16వ డివిజన్ ప్రజలందరి తరుపున కోరుచున్నామని డివిజన్ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ తెలిపారు.



## విద్యుత్ సమస్యలపై పరిష్కార వేదిక

నిజాం సాగర్ నవంబర్ 8 జనం సాక్షి వినియోగదారుల విద్యుత్ పరిష్కారానికి పరిష్కార వేదికలను ఏర్పాటు చేసినట్లు డి ఈ ప్రభాకర్ రావు అన్నారు. మండల కేంద్రంలోని విద్యుత్ ఉప కేంద్రంలో శుక్రవారం నాడు పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్ పర్సన్ నారాయణ, టెక్నికల్ మెంబర్ రామకృష్ణ, ఫైనాన్స్ మెంబర్ కిషన్, ఇండిపెండెంట్ మెంబర్ రాజా గౌడ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు మరియు విద్యుత్ వినియోగదారులు ఏ సమస్యలు ఉన్న ఈ వేదికల ద్వారా పరిష్కరించు కోవాలని సూచించారు. మండలానికి చెందిన ఐదు సమస్యలు, ఒక సమస్యను పెద్ద కోడప్గల్ మండలం నుంచి స్వీకరించామని త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్యశిబిరం

పెద్ద కొడప్గల్ (జనంసాక్షి): సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పెద్ద కొడప్గల్ మండలంలోని వడ్లం గ్రామంలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య నిపుణులు హరికిషన్ మాట్లాడుతూ.. 62 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు, 26 మందికి బోధన్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు, మరో ఇద్దరికి అత్యవసర వైద్య నిమిత్తం సరోజినీ దేవి ఆసుపత్రికి పంపినట్లు తెలిపారు. వైద్య సిబ్బంది, నాయకులు నాగరాజ్ ముదిరాజ్, మల్లప్ప పటేల్ ,నాగరాజ్ ముదిరాజ్, బస్వరాజు దేశాయ్, రషీద్, చాంద్ పాషా, శంకర్, శీను, మాజీ సర్పంచ్ మల్గొండ, సుభాష్, మారుతీ, నారాయణ, లయన్స్ అధ్యక్షులు కాశిరెడ్డి, కార్యదర్శి వేణుగోపాల్, జోన్ చైర్మన్ కిషన్, గ్రామస్థులు ఉన్నారు.





## పశువులకు గాలికుంటు టీకాలు

**పెద్ద కొడప్గల్ (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలం లోని కాటేపల్లి గ్రామంలో శుక్రవారం పశువులకు పశు వైద్యాధికారి డాక్టర్ మణి కుమార్ సిబ్బందితో కలిసి గాలికుంటు నివారణ టీకాలు వేశారు. జిల్లా పశు వైద్యాధికారి సూచనల మేరకు కాటేపల్లి లో 226 ఆవులకు, 167 గేదెలకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లప్ప పటేల్, చాంద్ పాషా, మాజీ సర్పంచ్ విఠల్, అశోక్, శంకర్, సిబ్బంది సురేశ్, గోపాలమిత్ర రవి, గంగారం, రాజిరెడ్డి, ఉన్నారు.

## సీఎం సారూ... మా జీవితాలను అంధకారంలోకి నెట్టకండి

**గద్దం సంపత్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ, ఉపకులాల జీవితాలను అంధకారంలోకి నెట్టవద్దని మాదిగ విద్యార్థి ఉద్యమ నాయకుడు గద్దం సంపత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ లో సుప్రీంకోర్టు నిర్ణయం తరువాత మొదటగా మన రాష్ట్రమే ఆర్డినెన్స్ తెచ్చి వర్గీకరణ అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారన్నారు. అయినప్పటికీ అలా ఆర్డినెన్స్ తేకుండా ఉద్యోగ ప్రకటనలు చేయడం వల్ల మాదిగలు, ఉపకులాల వారు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని వాపోయారు. మూడు దశాబ్దాల మాదిగల న్యాయమైన ఆకాంక్షను సుప్రీంకోర్టు గుర్తించిందని అలాగే ఆయా రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు. మన పక్క రాష్ట్రం కర్ణాటక, అలాగే హర్యానా ప్రభుత్వాలు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తున్నాయని తెలిపారు. తెలంగాణ లో మాత్రం మూడు నెలలు దాటినా వర్గీకరణ హామీ అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రతీ గ్రామ/గ్రామాన మాదిగలను మరింత చైతన్యం చేస్తామన్నారు.

## మున్సిపల్ కమిషనర్ నగరంలో పర్యటన

స్పందన తదితర అంశాల ను పరిశీలించి.ఎన్యూమరేటర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్యూమరేటర్లకు కేటాయించిన ఈబి విభాగం ప్రకారం సర్వే కొనసాగుతున్న తీరును స్వయంగా పరిశీలించి... ఎన్యూమరేటర్లకు సలహాలు సూచనలు చేస్తూ, ఆదేశాలు జారీ చేశారు. అలాగే కరీంనగర్ లోని జిల్లా కోర్టు ఆవరణలో నూతన కోర్టు భవన నిర్మాణం కోసం చేస్తున్న చదును పనులను తనిఖీ చేశారు. కలెక్టర్ తో పాటు సమాధి అధికారులు తదితరులు ఉన్నారు.

## సదర్ సయ్యాట విజయవంతం

హైదరాబాద్‌కే పరిమితమైన సదర్ పండుగను ముస్తాబాద్ మొదటిసారి నిర్వహించడం మండల కేంద్రంలో తరలివచ్చారు పోలీస్ బందోబస్తు మధ్య పర్యవేక్షణలో యాదవులు అలనాటి సమాజంలో వారి వృత్తే వారికి గుర్తింపు, వారి జీవన విధానంలో భాగమైన పనులే వారి పండుగలు, అవే నేటికీ వారి సాంస్కృతిక ప్రతీకలు. అటువంటివే నేటి సదర్ ఉత్సవాలు. భిన్న సంస్కృతి,సంప్రదాయాలకు నిలయం అని తెలిపారు ఈ ఉత్సవానికి యాదవుల ప్రజా ప్రతినిధులు ఉద్యోగ, యువజన, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయడం జరిగింది వివిధ మండలాల నుండి భారీగా తరలివచ్చారు

## రాష్ట్రస్థాయిపోటీలకు పారమిత విద్యార్థులు

అండర్ - 17 (బాలికల) ఖో - ఖో ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని బి.శ్రీలేఖ ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. ఇటీవల జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కశ్యప్, శ్రీలేఖ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా.ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు.యం.ప్రసాద్, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రమణ, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, వ్యాయామ ఉపాధ్యాయులు యస్.రాజు, యం.సాగర్, జి.మహేష్, రాజబాపు లు పాల్గొన్నారు.

**రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు..**

ఇటీవల నిర్వహించిన 7వ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి నెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో స్థానిక అలుగునూర్ పారమిత వరల్డ్ స్కూల్ లోని 8వ తరగతికి చెందిన ఎం.సాకేత్ విశ్వఘ్న, ఎం డి అబ్దుల్ అహెద్ మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనారు. కాగా నవంబర్ 9 నుంచి 10 వరకు నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ స్టేడియంలో నెట్ బాల్ అసోసియేషన్, తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించు 7వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారని పాఠశాల డైరెక్టర్ వి.యు.ఎం ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఎం.సాకేత్ విశ్వఘ్న, ఎం డి అబ్దుల్ అహెద్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ పి.ఈ.టీ లు జెట్టి శ్రీనివాస్, తోట శ్రీధర్ పాల్గొన్నారు.

## శరవేగంగా ధాన్యం కొనుగోళ్లు

చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ధాన్యం సేకరణకు సంబంధించి గన్నీ బ్యాగులు, లారీల కొరత వంటి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్ లో సన్నరకం, దొడ్డురకం వరి ధాన్యం సేకరణకై వేర్వేరుగా మొత్తం 670 వరకు కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచామని కలెక్టర్ వివరించారు. నిబంధనలకు అనుగుణంగా 48 గంటల్లోపు రైతులకు బిల్లుల చెల్లింపులు జరిగేలా వెంటదివెంట ఓపీఎంఎస్ లో డాటా ఎంట్రీ చేయిస్తున్నామని తెలిపారు.డీఆర్డీఓ పీ.డీ సాయాగౌడ్, డీసీఓ ఎన్.శ్రీనివాస్ రావు, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం రాజేశ్వర్, స్థానిక అధికారులు, సొసైటీల చైర్మన్ లు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**తంగళ్ళపల్లి నవంబర్ 08(జనం సాక్షి).** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు సీఎంకు జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతూ టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ప్రవీణ్ మాట్లాడుతూ పదేళ్లపాటు అప్పుల ఊబిలో కూరుకపోయిన తెలంగాణ రాష్ట్రాన్ని సరిదిద్దుకుంటూ ప్రజా పాలన దిశగా అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోతున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. మహిళలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు పట్ల తెలంగాణ మహిళలు ఆనందంగా ఉన్నారన్నారు. కులగణన వలన అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదం సీఎంపై ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రవేశపెడుతున్న పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని వెల్లడించారు. ఇచ్చిన మాట కోసం కట్టుబడి సీఎం అనుక్షణం రాష్ట్ర ప్రజల కోసం శ్రమిస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో పండించిన బియ్యంకు మంచి పేరుంది



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 8 (జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్రం లో పండించే బియ్యం కు మంచి పేరుందని, ఆ బియ్యం రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేయడం జరుగుతుందని పౌరస రఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డి.ఎస్. చౌహాన్ అన్నారు. శు క్రవారం రోజున కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన రాష్ట్రంలో పండించే ధాన్యం కు మంచి పేరు ఉందని, ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా రాష్ట్రంలో పండించిన బియ్యం తిరిగి నిత్యావసర సరకుల పంపిణీ ద్వారా రాష్ట్రంలోని నిరుపేద ప్రజలకు పంపిణీ జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తితో పాటు క్వాలిటీ ను కూడా పెంచడం జరిగిందని తెలిపారు. మిల్లర్లకు వారి గత సి.ఏం.ఆర్. పనితీరును బట్టి పారదర్శకంగా ధాన్యం కేటాయించడం జరుగుతుందని, తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతీ గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయడం జరుగుతున్నదని, తెలిపారు. రైతుల వద్దకే ప్రభుత్వ యంత్రాంగం వస్తున్నాదని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. అధికారులు నీతి నిజాయితీగా పనిచేయడం ద్వారా మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలను తీసుకువచ్చి కాంట అయిన మూడు, నాలుగు రోజుల్లోనే చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. నాణ్యమైన ధాన్యం ప్రతీ బస్తాలో 40.650 కిలోలుగా తూకం వేయడం జరుగుతుందని, రైతులు ఈ విషయాన్ని గ్రహించాలి తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ ,జిల్లాలో 423 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సన్నరకం వడ్లు కొనుగోలుకు అవసరమైన చోట ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 51,480 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచామని తెలిపారు. రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ పత్రాలు అందజేశారని, గోనె సంచులు సమస్యలు లేవని తెలిపారు. అవసరమైన ఇంటర్మీడియట్ గోదాంలు అందుబాటులో ఉన్నాయని, ధాన్యం మిల్లులకు రవాణా చేసేందుకు 10 ట్రాన్స్ పోర్టర్లను ఏర్పాటుచేసుకోవడం జరిగిందని తెలిపారు.కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. జిల్లాలోని రాష్ట్రంలోనే రోల్ మాడల్ గా తీసుకువస్తామని తెలిపారు. ట్యాబ్ ఎంట్రీలు త్వరగా చేసేందుకు సంబంధిత వారికి తెలియపరుస్తామని అన్నారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే తెలుపుటకు టోల్ ఫ్రీ ఏర్పాటుచేయడం జరిగిందని, టోల్ ఫ్రీ లో వచ్చిన సమస్యలకు ఎప్పటికప్పుడు సమాధానాలు అందిస్తున్నామని తెలిపారు.ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ, జిల్లాలో ఇంటర్ చెక్ పోస్టులు ఏర్పాటుచేయడం జరిగిందని, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల నుండి అక్రమ రవాణా అరికట్టేందుకు నిఘా పెట్టామని తెలిపారు.జిల్లా లోని రైస్ మిల్లర్లు మాట్లాడుతూ, రైతులను కాపాడుతూ, మరోప్రక్క ఇండస్ట్రీని కాపాడుకుంటున్నమని తెలిపారు. జిల్లాను రోల్ మోడల్ గా చేస్తామని అన్నారు. ధాన్యం నిల్వకోసం అవసరమైన గోదాములు, స్థలం ఉందని తెలిపారు. అనంతరం సదాశివనగర్ లోని కొనుగోలు కేంద్రాన్ని, బిక్నూర్ మండలం జంగంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ , అధికారులతో కలిసి సందర్శించారు. ఆయా కేంద్రాల్లో తిరిగి వరి ధాన్యం తేమశాతం కొలిచి, సంబంధిత రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు ధాన్యం పంటను ఆర బెట్టుకుని కేంద్రాలకు తీసుకువచ్చి, మంచి ధరను పొందాలని తెలిపారు. పచ్చి పంటను కోయవద్దని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహ రావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, రైస్ మిల్లర్లు, ఆయా కేంద్రాల ఇంచార్జిలు, రైతులు, పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**నిజంసాగర్ నవంబర్ 8 (జనంసాక్షి)**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా నిజాంసాగర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే. మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, మల్లూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కృష్ణారెడ్డి,బుడిమి శ్రీనివాస్, శేఖర్, మల్లారెడ్డి,కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై అవగాహన సదస్సు



**గంభీరావుపేట నవంబర్ 8 (జనం సాక్షి).** గంభీ రావుపేట మండల కేంద్ర ంలో ,శుక్రవారం రోజు విలేజ్ కమిటీ ఆధ్వర్య ంలో, సి పి ఆర్ పై అవ గాహన సదస్సు, నిర్వహి ంచారు. డాక్టర్ వేణుగో పాల్ మాట్లాడుతూ, మని షికి గుండెపోటు వచ్చిన ప్పుడు ప్రథమ చికిత్స ఎలా చేయాలో, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ మధ్యకాలంలో చాలామందికి గుండెపోటు ,రావడం జరుగుతుందని దీనికి ప్రతి ఒక్కరు అవగాహన, ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గుండెపోటు చిన్న పిల్లలకైతే, పెద్దవారికైతే, ఎలా చేయాలి అనేదానిపై అవగాహన సదస్సు, లింగన్నపేట, గంభీరావుపేట లో, అవగాహన సదస్సు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో, ఎస్సై శివకుమార్ ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి సిహెచ్ఓ రమేష్ ఆశాలు అమరావతి ప్రమీల విజయ రాజేశ్వరి తో పాటు ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సంబరాలు



**జుక్కల్ నవంబరు 8 (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలకేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టి నాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించి ఒకరినొకరు శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో ప్రజాపాలనతో ప్రజలు ఎంతో అభివృద్ధితో సంతోషంగా ఉన్నారని తెలియజేశారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జీరోలో ఉన్న కాంగ్రెస్ పార్టీని హీరో చేశారని స్పష్టం చేశారు. మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రేవంత్ రెడ్డి కృషి అమోఘం అని కొనియాడారు. ఇందులో కాంగ్రెస్ పార్టి నాయకులు సతీష్, సాయగౌడ్, రాజు పటేల్, శివానంద్, అనిల్, రాజు మరియు పార్టీ కార్యకర్తలు తదితర అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 8 (జనం సాక్షి)**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 55వ పుట్టినరోజు సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ జిల్లా యూత్ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా యువజన అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ .రేవంత్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజా సేవలో ఉంటూ ప్రజల మధ్య తిరిగే నాయకుడని జడ్పిటిసి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి గా 20ఏండ్లలో ఎంతో కష్టపడి సమర్థవంతంగా పదవులు నిర్వహించి ఉన్నతమైన ముఖ్యమంత్రి పదవిని చేపట్టారని, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎన్నో పథకాలను అమలు చేశారన్నారు.దేశంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని ఒక సమర్ధవంతుడు ధైర్యం గల రాహుల్ గాంధీ కుల గణన చేపట్టారాని,రాహుల్ గాంధీ సాహసం చేస్తే దానిని రేవంత్ రెడ్డి అందిపుచ్చుకొని ధైర్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఇంటిం టి సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించే కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ఇది కేవలం సమర్ధవంతుడైన ధైర్యం గల రేవంత్ రెడ్డి వాళ్ళనే సాధ్యమయ్యే పని అని కావున ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రేవంత్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని రేవంత్ రెడ్డి ఆశయాలను ఆలోచన ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు సేవ చేయాలని రేవంత్ రెడ్డి చేసే ప్రతి పనిలో ఆయనకు అండగా నిలబడాలని అన్నారు.



# కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 8 (జనం సాక్షి)**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 55వ పుట్టినరోజు సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ జిల్లా యూత్ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా యువ జన అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ.రేవంత్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజా సేవలో ఉంటూ ప్రజల మధ్య తిరిగే నాయకుడని జడ్పీటిసి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి గా 20ఏండ్లలో ఎంతో కష్టపడి సమర్ధవంతంగా పదవులు నిర్వహించి ఉన్నతమైన ముఖ్యమంత్రి పదవిని చేపట్టారని, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎన్నో పథకాలను అమలు చేశారన్నారు.దేశంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని ఒక సమర్ధవంతుడు ధైర్యం గల రాహుల్ గాంధీ కుల గణన చేపట్టారాని,రాహుల్ గాంధీ సాహసం చేస్తే దానిని రేవంత్ రెడ్డి అందిపుచ్చుకొని ధైర్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించే కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ఇది కేవలం సమర్ధవంతుడైన ధైర్యం గల రేవంత్ రెడ్డి వాళ్ళనే సాధ్యమయ్యే పని అని కావున ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రేవంత్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని రేవంత్ రెడ్డి ఆశయాలను ఆలోచన ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు సేవ చేయాలని రేవంత్ రెడ్డి చేసే ప్రతి పనిలో ఆయనకు అండగా నిలబడాలని అన్నారు.

## ముస్తాబాద్‌లో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**ముస్తాబాద్ నవంబర్ 8 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఘనంగా కేక్ కట్ చేయడం జరిగింది, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.ఇట్టి జిల్లా గుండం నరసయ్య ముస్తాబాద్ సింగిల్విండో చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి మాజీ జెడ్పీటిసి. మాజీ సర్పంచి పాలకొండ కిషన్ రావు మెరుగు యాదగిరి గౌడు . పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు . ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు. మండల యూత్ అధ్యక్షులు నరేష్. కొండం రాజిరెడ్డి. వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలను శుక్రవా రం కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్య దర్శి మల్యాల తిరుపతి ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహిం చా రు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశయాలకు.. ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఆచరణలో అమలు చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. రానున్న కాలంలో మిగతా హామీలను పూర్తి చేసి ప్రజలకు జవాబుదారితనంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగు సత్యనారాయణ గౌడ్, భూంపల్లి రాజయ్య, నగునూరి నరసయ్య గౌడ్, ఎండి ముస్తాక్ అహ్మద్, చాట్ల రాయమల్లు, కమ్మ గోని మల్లయ్య గౌడ్, ఎం ఏ రఫిక్, దాసరి గట్టయ్య, కుక్క నక్క శంకర్, వెంగలి రాజయ్య గౌడ్, బిలా చాట్ల గట్టయ్య, గర్రెపల్లి వెంకటేశం గౌడ్, నీల రాజయ్య, కొంతం శ్రీనివాస్, జంగపెల్లి చిన్న శ్రీనివాస్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కథ, కవిత పోటీలలో ఏర్గట్ల విద్యార్థులకు ప్రథమ బహుమతులు



**ఏర్గట్ల నవంబర్ 08( జనంసాక్షి):** నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ జాతీయ పరిషత్ వారి అద్వర్యంలో జాతీయస్థాయిలో కథ, కవిత పోటీలు జరగగ దానిలో పాల్గొని 9వ తరగతి చదువుతున్న విద్యార్థి అభిలాస్ రాసిన కథకు మొదటి బహుమతి,అదే తరగతి చదువుతున్న రిశ్వంత్ కు ప్రోత్సాహక బహుమతి,మరియు 7వ తరగతి విద్యార్థికి వేముల రూపక్ కు కవితా పోటీలలో ప్రథమ బహుమతి లభించినదని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణ చారి, తెలుగుఉపాధ్యాయులు ప్రవీణ్ శర్మ తెలియజేశారు. వీరికి నవంబర్ 15 న హైదరాబాదులోని తెలంగాణ సార్వత్ సాహిత్య పరిషత్తులో ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేయబడతాయని తెలిపారు. జాతీయ స్థాయిలో బహుమతులు తీసుకొచ్చిన విద్యార్థులను పాఠశాల పదోనోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, ప్రత్యేకఅభినందనలు తెలియజేశారు. విద్యార్థులను ప్రోత్సహించి బహుమతులను పొందడానికి ఎంతో ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయులు ప్రవీణ్ శర్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మునిరుద్దీన్, ప్రసాద్,రాజశేఖర్, పవన్, శ్రీనివాస్ ,గంగాధర్, విజయ్,రాజనర్సయ్య,రాజేందర్, సమిత, ఇందిర, నరేష్, రాజగోపాల్, ట్వింకిల్, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## తాండూర్ కిచ్చన్నపేట సహకార సంఘంను రెండు సంఘాలుగా విభజన చేయాలి



**నాగిరెడ్డిపేట్,నవంబర్ 8 (జనం సాక్షి)...** మండలంలోని తాండూర్ కిచ్చన్నపేట సహకార సంఘంను రెండు సంఘాలుగా విభజన చేయాలని కోరుతూ నాగిరెడ్డిపేట్ మండల మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి నిజామాబాద్లోని డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి తాండూర్ కిచ్చన్నపేట సహకార సంఘం పరిధిలో సుమారు 17 గ్రామపంచాయతీలు 20 గ్రామాలు ఉన్నాయని,తాండూర్ కిచ్చన్నపేట సహకార సంఘం చాలా పెద్దదిగా ఉన్నందున సంఘ సేవలు పొందుటకు రైతులకు చాలా ఇబ్బందిగా ఉందని,కనుక ఆత్మకూరు గ్రామాన్ని ప్రధాన కేంద్రంగా చేసుకొని ఆత్మకూరు ,ఎర్రారం, జలాల్పూర్ ,మాసానిపల్లి ఆచ్చాయపల్లి, రామక్కపల్లి,మార్టూరు గ్రామాలను కలుపుకొని నూతన సంఘం విభజన ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ప్రస్తుతం తాండూర్ సహకార సంఘంలో ఏడు గ్రామాల సభ్యులు 1160 మంది ఉన్నారని తెలిపారు.ఆత్మకూరు గ్రామంలో సంఘం ఏర్పాటు చేసినట్లయితే 100 మెట్రిక్ టన్నుల గోదాం మరియు ఒక ఎకరం ఒక గుంట స్థలం ఉందని డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డికి మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి వివరించి వినతి పత్రం అందజేశారు.

## జాతీయస్థాయి కోకో పోటీలకు

### ఎంపికైన విద్యార్థినికి మాజీ జెడ్పిటిసి సన్మానం

**నాగిరెడ్డిపేట,నవంబర్ 8 (జనం సాక్షి)...**మండలంలోని మాసంపల్లి గ్రామానికి చెందిన స్నేహ రెడ్డి జాతీయస్థాయి కోకో పోటీలకు ఎంపిక కావడంతో నాగిరెడ్డిపేట మండల మాజీ జడ్పిటిసి సభ్యులు ఉమన్నగారి మనోహర్ రెడ్డి శుక్రవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించి మిఠాయి తినిపించారు.రాష్ట్రస్థాయి అండర్ 14 బాలికల కోకో పోటీలు రామారెడ్డి మండలం పోసానిపేట్లో నిర్వహించారు.సదాశివనగర్ స్ప్రింగ్ ఫీల్డ్ పాఠశాలలో 7 తరగతి చదువుతున్న స్నేహ రెడ్డి కోకో పోటీల్లో ప్రతిభ కనబరిచడంతో విద్యార్థిని జాతియ స్థాయి కోకో పోటీలకు ఎంపిక అయినారు.ఈ సందర్భంగా మండల మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి పాఠశాలకు వెళ్లి జాతిస్థాయి కోకో పోటీలకు ఎంపికైన విద్యార్థి స్నేహరెడ్డిని అభినందించారు.నాగిరెడ్డిపేట మండలానికి పేరు తీసుకురావ డంతో హర్షించదగ్గ విషయమని క్రీడాకారులను ప్రోత్సహిస్తామని మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి హామీ ఇచ్చారు.పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**శంకరపట్నం నవంబర్ 08 జనంసాక్షి:**కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిని చేసారూ. సీఎం రేవంత్ రెడ్డికి 55వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, శ్రీ మత్స్య గిరింద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రదాన కార్యదర్శి దుర్గం తిరుపతి, కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు నాంపల్లి తిరుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి. హిసామోద్దీన్, కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం గౌడ్, మైనార్టీ సెల్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎం.డి ఆరిఫ్ బెగ్, మెట్టుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టె మధు వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ




**గంభీరావుపేట నవంబరు 8 (జనం సాక్షి)** మండల కేంద్రానికి చెందిన నేతి కుంట దేవవ్వ భర్త సత్యం నా భర్త రెండు నెలల క్రితం విదేశాలకు వెళ్ళినాడు. ఇటీవలే మా పెద్ద కూతురు వివాహం అయినది మా చిన్న కూతురు హైదరాబాదులో చదువుకుంటున్నది. ఆరోగ్య చికిత్స కొరకు హైదరాబాదులో వెళ్లాల్సి ఉండగా ఇంటికి తాళం వేసి వెళ్లాను. మళ్లీ ఐదు రోజుల తర్వాత వచ్చి చూసేసరికి, తాళం పగలగొట్టి కనబడడంతో, ఇంట్లోకి వెళ్లి చూసేసరికి, బీరువాలోని రెండు తులాలు బంగారాభరణాలు, 34 తులాల వెండి ఆభరణాలు, గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శివకుమార్ తెలిపారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, నవంబర్ 8 (జనం సాక్షి):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలోనీ కాకాతీయ బిల్డింగ్ వద్ద కేక్ కట్ చేసి, బాణాసంచా పేల్చి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కసుబోజుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఎండి. ఇమ్రాన్ లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెడ్పిటిసి నుండి రాష్ట్ర పిసిసి అధ్యక్షులుగా ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా రాజకీయంగా ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చారని అన్నారు. వారు ఆయురారోగ్యాలతో ఉండాలని, మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకో వాలని వారన్నారు. రాష్ట్ర ప్రగతి కోసం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తూ రాష్ట్ర పురోగతికి శ్రీకారం చుట్టారన్నారు. అప్పటి అధికార పార్టీ కుట్రలకు జైలు జీవితం కూడా గడిపాడని అన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, రైతులకు రెండు లక్షల రుణ మాఫీ, రెండు వందల యునిట్లు ఉచిత కరెంటు చేశారని అన్నారు. అదేవిధంగా అన్ని వర్గాల ప్రజానికాని కి న్యాయం జరిగేలా పేదలకు సామాజిక న్యాయాన్ని అందించాలనే చిత్తశుద్ధితో కుల గణన కార్యక్రమం చేపట్టారని దేశానికి స్వాతంత్రం రాక పూర్వం 1932లో కులగనన జరగగా ఇప్పుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో వారి ఆలోచన విధానాలను సిద్ధాంతాలను ఆచరిస్తూ నేడు దానిని నిర్వహించి అన్ని వర్గాలకు ముఖ్యంగా బీసీల తలరాతను మార్చే నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఎండి. ఇమ్రాన్, బీసీ. సెల్ నాయకులు చిన్నింటి నాగేంద్ర, ఎగ్గని శ్రీనివాస్,పూరెళ్ళ రాకేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొతుల శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్,గొట్టే ప్రభుదాస్, చిలువేరు రాజమౌళి, గుర్రపు మురళి,మొలుగూరి సమ్మయ్య,పనికెల శ్రీకాంత్, గుర్రపు ప్రవీణ్,గుల్లి సమ్మయ్య, లోనికి అంజి,అకినపెల్లి మహేందర్, వంశీ, దినేష్, విక్రమ్, ఏ.శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు తదితరులు 100 మంది వరకు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## సీనియర్ సివిల్ జడ్జి రాధికా జైస్వాల్




**సిరిసిల్ల టౌన్ నవంబర్ 8 (జనం సాక్షి)** సామాజిక మా ధ్యమాలను సరైన రీతిలో వినియోగించుకోకపోతే సైబర్ మోసాల బారిన పడే ప్రమాదం ఉందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ అన్నారు. సిరిసిల్లలోని వికాస్ డిగ్రీ కళాశాలలో నిర్వ హిం చిన న్యాయవిజ్ఞాన సదస్సుకు ఆమె ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఇన్ స్టాల్ రామ్, ఫేస్బుక్ వంటి మాధ్యమాల్లో వ్యక్తిగత ఫోటోలను అప్ లోడ్ చేస్తే సైబర్ కేటుగాళ్లు వాటిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా అశ్లీలంగా తయారు చేస్తూ బ్లాక్ మెయిల్ చేస్తారన్నారు. యువత విద్యార్థులు మొబైల్ ఫోన్ జ్ఞాన సేకరణకి వినియోగించుకోవాలి తప్ప వినోద సాధనం గా ఉపయోగించవద్దన్నారు. అనంతరం లోక్ అదాలత్ గురించి వివరిం చారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్, బార్ అసోసియేషన్ కార్యదర్శి తంగళ్ళపల్లి వెంకటి, లోక్ అ దాలత్ సభ్యులు ఆడెపు వేణు, చింతోజి భాస్కర్, లీగల్ ఎయిడ్ చీఫ్ ప్రతినిధులు పరుశురాం, మల్లేష్, సీనియర్ న్యాయవాది గెంట్యాల భూమేష్, కళాశాల ప్రిన్సిపాల్ జగన్ గౌడ్, శైలజ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని పాలకుర్తి మండలం కన్నాల గ్రామానికి చెందిన తస్లీమా కు 2.50 లక్షలు ఎల్ ఓ సి మంజూరు చేసి ఇప్పించారు. తస్లీమా నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహా యం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి 2.50 లక్షలు ఎల్ఓసి మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శుక్రవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 8 (జనంసాక్షి)**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం వేముల వాడ పట్టణ,అర్బన్,రూరల్ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ముందు ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం భక్తులకు అరటి పండ్లు పంపించేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశామన్నారు. వేములవాడ సర్వతో ముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారని,త్వరలో సీఎం రేవంత్ రెడ్డి వేములవాడలో పలు శంకుస్థాపనలు చేస్తారన్నారు. ఇప్పటికే ఆలయ అభివృద్ధికి రూ 50 కోట్లు మంజూరు చేశారని, మరో 47 కోట్లతో బ్రిడ్జి నుండి దేవాలయం వరకు రోడ్ల వెడల్పు కార్యక్రమానికి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన రాజన్న ఆలయంలో సీఎం జన్మదిన సందర్భంగా 55 కోడే మొక్కులను చెల్లించిన పిదప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కాంగ్రెస్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం



**రాయికల్ నవంబర్ (జనం సాక్షి)**రాయికల్ మండలంలోని రామాజీపేట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం శుక్రవారం కన్నుల పండువగా జరిగింది. ఆలయ అర్చకులు చెరుకు రాజేశ్వర శర్మ అజయ్ శర్మ పర్యవేక్షణలో,వేద పండితులు రాంగోపాల్ ఆచార్యులు, జగన్నాథ ఆచార్యుల వేదమంత్రోచరణల మధ్య, భక్తుల భగవాన్ నామస్మరణ నడుమ, మేళతాలాల మధ్య శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకువచ్చి, కళ్యాణ మండపంలో కన్నుల పండుగగా కళ్యాణాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి స్వామివారికి ఓడిబియ్యాన్ని సమర్పించారు. ఇట్టి కార్యక్రమానికి కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి,జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అతిథులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అతిథులను ఘనంగా సత్కరించారు. కళ్యాణ అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోలరాజు, మాజీ సర్పంచులు బెజ్జంకి రమాదేవి మోహన్ వాసరి రవి, మాజీ ఉపసర్పంచ్ హరీష్ రావు మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్ ఆలయ కమిటీ సభ్యులు చల్ల రాజేందర్,అయిండ్లేని గంగారెడ్డి, లింబయ్య,గంగారెడ్డి సత్యం గౌడ్,సుధీర్ రెడ్డి,ఏను గంటి రవి,రాంపతి రావు,సంతోష్ ,శ్రీనివాస్,జీవన్ రెడ్డి, క్రిష్ణ రెడ్డి,రాయికల్ కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి,మహేందర్, వివిధ పార్టీల నాయకులు రాజేశ్వరరావు గోపి రాజారెడ్డి, మహిపాల్ రెడ్డి,దివాకర్ రెడ్డి, రాజారెడ్డి,మల్లేష్ యాదవ్ మహిళా నాయకురాల్లు స్పందన,కవిత వివిధ గ్రామాల నాయకులు ,గ్రామ యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**రామగిరి జనం సాక్షి:** రామగిరి మండల కేంద్రంలోని స్థానిక శ్రీపాద భవన్ (ఐ ఎన్ టి యు సి భవన్) లో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపు మరియు సెంటినరీ కాలనీ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథకంలో దూసుకుపోతుందని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, మాజీ ఎంపీటీసీలు ముస్త్యాల శ్రీనివాస్, కొప్పుల గణపతి, చిందం మహేష్, నాగ పల్లి ఉప సర్పంచ్ బాబు, నాయకులు నీరజ తులసిరామ్ గౌడ్, బంకు మల్లేష్, సిద్ధ%శీ% మురళి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సదానందం , రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టాటా ఏసి వాహనాన్ని ఢీ వ్యక్తి మృతి

**ముత్తారం(జనంసాక్షి)**కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం నాగంపేట గ్రామ శివారులో శుక్రవారం రోజున మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు తెలిసిన వివరాల ప్రకారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామపంచాయతీ పరిధిలో గల వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన చెంచు రమేష్,అతని స్నేహితుడు చంద్రమౌళి తో కలిసి అవసరం నిమిత్తం జమ్మికుంట వచ్చి తిరిగి స్వగ్రామం ఓడేడ్ వెళ్లే క్రమంలో జమ్మికుంట మండలం నాగంపేట గ్రామం వద్ద ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న టాటా ఏసీ వాహనన్ని ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయాలైన చెంచు రమేష్ అనే యువకుడు సంఘటన స్థలంలోనే మృతి చెందాడు ..ఓడేడ్ గ్రామానికి చెందిన రమేష్ అతని స్నేహితుడికి తీవ్ర గాయాలు కావడంతో అతనిని అంబులెన్స్ లో జమ్మికుంట తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతుడికి భార్య శిరీష తోపాటు ఒక పాప ఒక బాబు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు



**సుల్తానాబాద్,నవంబర్ 08(జనంసాక్షి) :** ఈనెల 4న రామగిరి మండలం సెంటనరీ కాలనీలోని వాణి సెకండరీ పాఠశాలలో జిల్లా స్థాయి నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సబ్ జూనియర్స్ నెట్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ధనుష్, శివరాం లు ఈ నెల 8, 9,10 వ తేదీలలో నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యం తెలియజేశారు. చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో, క్రీడలను ప్రోత్సహించడంలో ఐపీఎస్ పాఠశాల ముందుంటుందని అన్నారు.

## విద్యార్థినీ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

### విద్యార్థులకు కార్డ్స్ బెల్టుల పంపిణీ చేసిన ఎంఈఓ రాజయ్య



**సుల్తానాబాద్,నవంబర్ 08(జనంసాక్షి) :** విద్యార్థిని విద్యార్థులు అన్నిరంగాల్లో ముందుండాలని మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని గర్రెపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాధికారి రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై కార్డ్స్ బెల్టుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాజయ్య మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పాఠశాలకు ప్రతిరోజు హాజరై అనుకున్న లక్ష్యాలను అధిగమించాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కవిత ఉపాధ్యాయులు వాని దుగ్యాల శ్రీనివాసరావు ,విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను

### మర్యాదపూర్వకంగా కలిసిన ఆల్ ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి

**సుల్తానాబాద్,నవంబర్ 08(జనంసాక్షి) :** శుక్రవారం ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత కరీంనగర్ ఆదిలాబాద్ నిజాంబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డి టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మార్చిలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ టికెట్ను నరేందర్ రెడ్డి ఆశిస్తున్నారు. అందులో భాగంగానే టీపీసీసీ అధ్యక్షుని కలిశారన్న ప్రచారం జరుగుతుంది.

## సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



సుల్తానాబాద్,నవంబర్ 08(జనంసాక్షి) : ఈనెల 10న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉత్తర తెలంగాణ లో మొట్టమొదటిసారిగా పెద్దపల్లి జిల్లా యాదవ ప్రతిష్టాత్మక సదర్ సమ్మేళనాన్ని రాజకీయాల కతీతంగా కులాలకు మతాలకు అతీతంగా నిర్వహించే యాదవ సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎంపిటిసి ఫకీర్,యాదవ్, సౌదరి మహేందర్ యాదవ్, తాత సదానందం యాదవ్ మెండేశంకరయ్య చిట్టవేణి సదయ్య, కుమార్ యాదవ్,పలువురు యాదవ నాయకులు కోరారు. పెద్దపల్లి జెండా వద్ద నాలుగు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు జరిగే యాదవ సమ్మేళనంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని యాదవ సంఘం నాయకులు పిలుపునిచ్చారు.

## అఖిల భారత యాదవ మహాసభ పట్టణ అధ్యక్షులుగా పోసాని శ్రీనివాస్ యాదవ్



**పెద్దపల్లి,నవంబర్ 08(జనంసాక్షి) :** అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి మున్సిపల్ పట్టణ అధ్యక్షులుగా పోసాని శ్రీనివాస్ యాదవ్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, జిల్లా వర్కింగ్ అధ్యక్షులు సందనవేణి రాజేందర్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు శ్రీనివాస్ యాదవ్ కు శుక్రవారం పెద్దపల్లిలో నియామక పత్రం అందజేశారు. యాదవుల ఐక్యత, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని శ్రీనివాస్ కు సూచించారు. కాగా తన నియామకానికి సహకరించిన మేకల మల్లేశం యాదవ్, సందనవేణి రాజేందర్, యాదవ సంఘం నాయకులు, సభ్యులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో యాదవులను ఏకతాటిపైకి తెచ్చి యాదవుల సమస్యల పరిష్కారానికి అగ్ర నాయకులు, స్థానిక నాయకుల సహకారంతో కృషి చేస్తానని శ్రీనివాస్ తెలిపారు.

## అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే విజయ రమణారావు జన్మదిన వేడుకలు

### విజయ రమణారావుకు భారీ స్వాగతం అభిమానుల రక్తదానం



**సుల్తానాబాద్,నవంబర్ 08(జనంసాక్షి) :** పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు 59వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్దకు ఎమ్మెల్యే విజయరమణారావు రాగానే ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు భారీ బాన సంచలు పే ల్చారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక విశ్రాంతి భవనాన్ని చదును చేసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా దాదాపు 80 మంది విజయ రమణారావుఅభిమానులు రక్తదానం చేయగా రెడ్ క్రాస్ సొసైటీ వారు సేకరించారు. ఈ సందర్భంగా భారీ కేకును ఎమ్మెల్యే విజయరమణారావు కట్ చేయగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అభిమానులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయ రమణారావు జన్మదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూ ప్రజల మనిషి రైతు పక్షపాతి ఎమ్మెల్యే విజయ రమణారావు పెద్దపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేసి తీరుతామని వారు స్పష్టం చేశారు. విజయ రమణారావు రానున్న రోజులలో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని భగవంతుడు వారి కుటుంబానికి అండగా ఉండాలని వారు కోరారు. రక్తదానం చేసిన అభిమానులకు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు ,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ ,మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ ,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ నేత దన్నానాయక్ దామోదర్ రావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతలు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు దుగ్యాల సంతోష్ రావు, (శివ పల్లి) చీటీ సతీష్ రావు, దుగ్యాల సంతోష్ రావు (సుగ్లంపల్లి) అనిల్ గౌడ్ మేకల పోచం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్ ,మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్ ,బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు తొర్రి కొండ ప్రభాకర్ ,సీనియర్ నేతలు పన్నాల రామన్న ,రాజలింగం తిరుపతి, కుమార్ ,కిషోర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ ,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ ,యువ నాయకులు దాసరి సతీష్ ,గర్రెపల్లి మాజీ సింగిల్ విండో చైర్మన్ జానీ దాసరి విజయ్ కుమార్ ,కోట శ్రీనివాస్ ,కోట సమ్మయ్య,న్యాతరి దేవేందర్, ఆరెపల్లి కిరణ్ ,మోబిన్ రఫీక్ ,రహీం, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు అమ్జాద్ ,గాజుల హరీష్, గొల్లపల్లి మాజీ సర్పంచ్ బండారి రమేష్ ,ఏరుకొండ తిరుపతి ,వేగోళం శంకర్ గౌడ్, చింతల రాజు ,మాజీ సర్పంచ్ బల్మూరి వెంకటరమణారావు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇల్లందుల శ్రీనివాస్, బక్కయ్య, నన్ను,తో పొన్నం చంద్రయ్య గౌడ్,గరిగే శ్రీనివాస్,పాటు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పెద్దపల్లి జిల్లా వైస్ చైర్మన్ గా ఆది కోటేశ్వరరావు



**సుల్తానాబాద్,నవంబర్ 08(జనంసాక్షి) :** సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పెద్దపెల్లి జిల్లా వైస్ చైర్మన్ గా సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామ నివాసి గోదావరిఖని ఓసిపి త్రీ సి హెచ్ పి ఆర్ జి 2 ఐ ఎన్ టి యు సి నాయకుడు ఆది కోటేశ్వరం రావును నియమిస్తున్నట్టు నేషనల్ చైర్ మెన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఒకప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వరల్డ్ బుక్ అఫ్ రికార్డ్స్ సౌత్ ఇండియా చైర్మెన్ డాక్టర్ గంప హన్మగౌడ్, నేషనల్ వైస్ చైర్మెన్ డాక్టర్ తిరుమల రావు, తెలంగాణ స్టేట్ చైర్మెన్ లోయల నర్సింగరావు వైస్ హైదరాబాద్ కొంపల్లి లో ని ఓ హోటల్ పెద్దపల్లి జిల్లా వైస్ చైర్మన్ గా నియామక పత్రాన్ని అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన జాతీయ నాయకత్వానికి రాష్ట్ర నాయకత్వానికి కోటేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతకు న్యాయం చేస్తానని కోటేశ్వరరావు అన్నారు.

## జాతీయ రహదారి భూసేకరణ పూర్తి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి,నవంబర్ 08(జనంసాక్షి) :** వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తిచేసే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో భూ సేకరణ అంశాల పై అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వరంగల్ – మంచిర్యాల 136 జి 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి పెండింగ్ భూసేకరణ త్వరగా ముగిసేలా చూడాలని అధికారులకు సూచించారు. అవార్డు పాస్ చేసిన భూసేకరణ కేసులను సంబంధిత జాతీయ రహదారి అథారిటీకి అప్పగించాలని, పెండింగ్ లో ఉన్న పెమెంట్స్ యొక్క వివరాలను తెప్పించుకొని త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ లను ఆదేశించారు. అనంతరం సింగరేణి సంబంధించి పెండింగ్ ఆర్%డ%ఆర్ సమస్యలపై రివ్యూ నిర్వహించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, సింగరేణి భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు, సంబంధిత తహసీల్దార్ లు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయ రమణారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**పెద్దపల్లి,నవంబర్ 08(జనంసాక్షి) :** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు జన్మదినం సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా, ఎంపీ ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే కి బుకే మరియు సాల్వాతో సత్కారం చేసి, ఆయన శ్రేయస్సు కోసం హార్దిక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేక మంది పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు, అభిమానులు పాల్గొని ఎంపీ సన్మానం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## సర్వ శ్రేష్ఠం శివారాధన

### మొదలైన శివమాలధారణ

**పిట్లం,నవంబర్08,(జనం సాక్షి)** మండల పరిధిలోని చిన్న కొడప్గల్ శ్రీరామలింగేశ్వర ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా శివ దీక్షలు ప్రారంభించినట్లు గురుస్వామి రాజు తెలిపారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ 41 రోజుల పాటు మాలలో ఉండి,మాల అనంతరం ఇరుముడి కట్టుకొని శ్రీశైలంలో శివుడిని దర్శించుకొని, సమర్పిస్తామని తెలిపారు. ఆచరిస్తున్నట్లు ఆచరించడం శ్రేయస్కరం అని తెలిపారు.

# మల్కాపూర్ శివారు సర్వే నెంబర్ 98లో ప్రభుత్వ భూమిని పరిరక్షించండి




**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం మండలం మల్కాపూర్ శివారు సర్వేనెంబర్ 98 లో గల ప్రభుత్వ భూమికి ఎలాంటి హద్దులు లేకపోవడం వల్ల భూమి అన్యాక్రాంతమవుతుందని వెంటనే సర్వే నెంబర్ 98 లో గల 17 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం నాడు రామగుండం మండల రెవెన్యూ అధికారి కుమారస్వామి గారికి అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) పక్షాన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య మాట్లాడుతూ "రామగుండం మండలం మల్కాపూర్ శివారు సర్వే నెంబర్ 98లో ధరణి రికార్డుల ప్రకారం 17 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అందులోనే ప్రభుత్వ ఆసుపత్రి మరియు అగ్నిమాపక కార్యాలయం తో పాటు కొంత ఖాళీ స్థలం ఉందని దానికి ఎలాంటి కాంపౌండ్ వాల్ హద్దులు లేకపోవడం మూలంగా కొంత భూమి అన్యాక్రాంతమవుతుందని భూకబ్జాదారులు అత్యంత విలువైన ఆ భూమిపై కన్నేసి స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.రామగుండం మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఆ ఖాళీ స్థలంలో పారామెడికల్ కళాశాల కానీ నర్సింగ్ కళాశాల కానీ ఏర్పాటు చేయడం ద్వారా ఆ ప్రభుత్వ భూమి సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. కోట్ల రూపాయలు విలువ చేసే ఆ భూమి అన్యాక్రాంతం కాకముందే రెవెన్యూ అధికారులు అప్రమత్తమై వెంటనే ఆ భూమిని కొలిచి ఇప్పటికే జరిగిన నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. సర్వే నెంబర్ 98 లో గల ప్రభుత్వ భూమి కబ్జా చేసిన కబ్జాదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమి పరిరక్షణ కోసం ప్రత్యక్ష పోరాటం చేయవలసి వస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు వినతి పత్రం అందజేసిన వారిలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు రానవేణి సుధీర్ కుమార్, సాదుల శివకుమార్ లు ఉన్నారు.

# అంగన్వాడిలో శుక్రవారం గ్రామసభ



**శంకరపట్నం నవంబర్ 8 జనం సాక్షి:**కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ లింగాపూర్ గ్రామలలోని అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి గొట్ట శ్రావణ్ ఈ సందర్భంగా గర్భిణీలకు బాలింతలకు శిశువులకు పలు సూచనలు ఆరోగ్య సూత్రాలు వివరించారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, శిశువులకు అందిస్తున్న అన్ని రకాల సౌకర్యాలు వారికి అందిస్తున్న ఆహార పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నపిల్లలు వయసుకు తగ్గ బరువు ఉండేలా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహార నియమాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగార్జున, ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛధనం,పచ్చ ధనం పై సాంస్కృతిక సారదుల కళా ప్రదర్శన



**బోయినిపల్లి,నవంబర్ 08 (జనం సాక్షి)** రాజన్న సిరిసిల్లా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బోయినిపల్లీ మండలం నీలోజిపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన నిర్వహించారు. చెట్లు మానవజాతి మనుగడకు మూలం కావున ప్రాణవాయువును అందించే చెట్లను పెంచాలి. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి,బట్ట సంచు లను వాడాలని,మన ఇంటి చుట్టూ వున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ,తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ ల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని , తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛ దనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పిం చారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి టీం లీడర్ అంతర్పుల ఝాన్సీ, లావణ్య, కిన్నర శ్రీలత, అనుముల శిరీష, గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# రిపోర్టర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



**సైదాపూర్ : నవంబర్:8( జనం సాక్షి)** సైదాపూర్ మండలంలో నమస్తే తెలంగాణ రిపోర్టర్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయాన్ని తెలుసుకొని శుక్రవారం రోజున నమస్తే తెలంగాణ రిపోర్టర్ ను పరామర్శించారు రోడ్డు ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య.బి ఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ. బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి .మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి.మాజీ వైసీపీ శ్రీధర్ రెడ్డి. సుద్దాల నర్సింగ్. గ్రామ శాఖ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల పాదయాత్రను విజయవంతం చేయండి



**మల్లాపూర్, నవంబర్ 8 (జనంసాక్షి)** మండలంలోని రాఘవపేట గ్రామంలో శుక్రవారం శ్రీ వెంకటేశ్వర ఆలయంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతులకు రెండు లక్షలరుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, రైతులకు దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న నిర్వహించబోయే జగిత్యాల సంజయ్ అన్న పాదయాత్ర లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారుకార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కాటిపెల్లి సరోజన అదిరెడ్డి,మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు అంజిరెడ్డి,నర్సారెడ్డి,మోహన్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కదుర్క నర్సయ్య,వైస్ చైర్మన్ శరత్, బీఆర్ఎస్వి నాయకులు బైరి రవికుమార్ యాదవ్,మాజీ సర్పంచులు గోవింద్ నాయక్,రవి,నాగరాజు, సంతోష్,మాజీ ఎంపీటీసీలు ,నగేష్ గ్రామ శాఖ అధ్యక్షులు సుద్దు రాజు, రాకేష్, స్వామి,నారాయణ,దేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సేవ చేస్తే భగవంతునికి చేసినట్టు

## అన్నదాన ప్రభువు అయ్యప్పస్వామి

## కౌటం బాబు సేవలు అభినందనీయం



**గోదావరిఖని, జనంసాక్షి:** అన్నదాన ప్రభువు అయ్యప్పస్వామి వారు పేదవారికి అకలి అలమటిస్తున్నవారికి అన్నం పేడితే వారికి సేవ చేస్తే ఆ భగవంతుడికి చేసినట్లేనని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు .శ్రీధర్మశాస్త నిత్యాన్నదాన వేదిక వ్యవసాపకులు కౌటం బాబు ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్త పోచమ్మ గుడి వద్ద ఎర్పాటు చేసిన మహ అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...సేవ చేయడం ప్రతి ఒక్కరు తమ విధిగా భావించాలన్నారు. గత 18 సంవత్సరాలగా ధర్మశాస్త్ర శాస్త అన్నదాన వేదిక నిర్వహిస్తున్న కౌటం బాబు అభినందనీయులన్నారు. రామగుండం నియోజకవర్గంలో విజయమ్మ పౌండేషన్ ద్వారా పేదలకు గత 5 కాలంలో తమ వంతుగా సేవ కార్యక్రమాలు నిర్వహించని చెప్పారు.శుక్రవారం అన్నవితరణ చేసిన సాగరిక తిరుపతి రాణి దంపతులను కోరుకంటి చందర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్మశాస్త నిత్యాన్నాదాన వేదిక బాధ్యులు కౌటం బాబు, చల్లా రవీందర్‌రెడ్డి, సురేష్, రాకేశ్, రఘుసింగ్,కార్పోరేటర్లు పెంట రాజేష్, బాదె అంజలి, గాధం విజయ, నాయకులు జె.వి.రాజు,మారుతి, సట్టు శ్రీనివాస్, బొబ్బిలి సతీశ్, వెంకన్న, కిరన్‌జీ, సతీష్, మేకల అబ్బాస్, ఇరుగురాల్ల శ్రావన్, గుంపుల లక్ష్మి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన యూనివర్సిటీలోని డిగ్రీ పరీక్షలు ఒకేసారి నిర్వహించాలి



**గోదావరిఖని, జనంసాక్షి:** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) పెద్దపెల్లి జిల్లా సమి తి ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ ఆమోదిత డిగ్రీ కళాశాలలో జరిగే ఒకటి, రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు, సెమిస్టర్ల పరీక్షలను ఒకేసారి నిర్వహించాలని శాతవాహన యూనివర్సిటీ రిజిస్టర్ జి. వరప్రసాద్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లా డుతూ కరోనా మహమ్మారి వలన డిగ్రీ పరీక్షలు గందరగోళంగా మారాయని, కరోనా రాకముందు ఏ విధంగా అయితే జరిగేదో అదే విధంగా పరీక్షలను నిర్వహించాలని ఆయన అన్నారు .ఒకటి, మూడు, ఐదు ,సెమిస్టర్ల పరీక్షలు ఒకరోజు, రెండు ,నాలుగు, ఆరు సెమిస్టర్ల పరీక్షలు ఒకరోజు జరిగేదని, గతం మాదిరిగానే నిర్వహించాలని ఆయన అన్నారు. దోస్త్ వలన మొదటి సెమిస్టర్ పరీక్షలు ఆలస్యం అవుతున్నాయని, ఆ విధంగా జరగకుండా చూడాలని ఆయన అన్నారు. పరీక్షకు పరీక్షకు మధ్య ఒక్కరోజు సెలవు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సరైన నిర్ణయాలు తీసుకోవాలని కోరగా శాతవాహన యూనివర్సిటీ రిజిస్టర్ సానుకూలంగా స్పందించారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్నకొండ సాయిఆజాద్, ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ కార్యనిర్వాహక కార్యదర్శి మామిడి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

## మక్కాన్‌సింగ్ సేవ సమితి అధ్యక్షురాలు మనాలిఠాకూర్



**గోదావరిఖని, జనంసాక్షి:** పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్ గ్రామ పంచాయితీలో ఉన్నటువంటి రామ్‌మందిర్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జీవితంలో అనేక ఎత్తు పల్లాలు ఎదుర్కొంటు, అనేక పోరాటాలు చేసి, జడ్పీటీసీగా రాజకీయ జీవితం ప్రారంభించి అనతి కాలంలోనే ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా ఉమ్మడి ఆంద్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా సేవ చేస్తూ ప్రజా నాయకుడిగా ఎదిగి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.జాతీయ కాంగ్రెస్ పార్టీ కు అధ్యక్షులుగా, పార్లమెంట్ సభ్యు లుగా ప్రజల మనసును గెలుపొందిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.ఒక్కవైపు మరో వైపు అభివృద్ధి దిశగాపాలన సాగిస్తున్న రేవంత్‌రెడ్డికి మనాలిఠాకూర్ 56వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నయనం ప్రధానం అంటున్న లయన్స్‌క్లబ్

**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని ప్రధాన మార్కెట్ సమీపంలో ఉచిత షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు, నిత్య అల్పాహారం వితరణ చేశారు.అలాగే సుమారు 30 మంది నిరుపేద మహిళలు, పురుషులు, వృద్ధులకు ఉచిత కంటి ఆపరేషన్ల నిర్వహించేందుకు రేకుర్తి కంటి దవాఖానకు తరలించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లికార్జున్, కోశాధికారి గోవర్ధన్‌రెడ్డి, బంక రామస్వామి, మేడిశెట్టి గంగాధర్, పోకల ఆంజనేయులు, తిలక్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో గణపతి హెూమం



**గోదావరిఖని, జనంసాక్షి:** కోదండ రామాలయంలోని అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప దేవాలయ చైర్మన్ గుమ్మడి కుమారస్వామి నేతృత్వంలోగురు స్వామి హనుమంతరావు ఆధ్వర్యంలో మండలపూజా కార్యక్రమంలో భాగంగా ఘనంగా గణపతి హెూమంజ రిపారు. అనంతరం భక్తులకు భిక్ష (అన్నదానం) నిర్వహించారు.అయ్యప్ప దేవాలయంను ఘనంగా పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. రామాలయ, శివాలయ,అయ్యప్ప ఆలయాల పూజారులు శశిధరచార్యులు,చంద్రశేఖర శర్మ, రామకృష్ణశర్మ తోపాటు.. అయ్యప్ప స్వామిమాలదారులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 'ఖని'లో సీఎం జన్మదిన వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి:** తెలంగాణ నవనిర్మాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని స్థానిక ప్రధాన చౌరస్తాలో కేక్ కట్‌చేసి వేడుకలను నిర్వహించారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి హాజరై కేక్ కట్‌చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలు దిగ్విజయంగా కొనసాగించడం జరుగుతుందని, తద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అందించబోతున్నామని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పించన్లు ప్రతి ఒక్క పేదవానికి సంక్షేమ పథకం అందించడమే లక్ష్యంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దీటి బాలరాజు, పాతపెల్లి ఎల్లయ్య, ముస్తఫా, బొమ్మక రాజేష్, కొప్పుల శంకర్, గట్ల రమేష్, దూళికట్ట సతీష్, ఫజల్, ఆడేపు రవి, గుండేటి శంకర్, అల్లి శంకర్, కుడిదల శివ, విజయ్, ముల్లంగుల రమేష్, వెంకటరమణ,గుమ్మడి రవి,అబిద్, సన్నీ, శాంతి, శారదా, అనిల్, రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్కెట్లో హమాలీల ఆందోళన

### హెూల్ సేల్ వ్యాపారులు స్పందించాలి

### హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ డిమాండ్




**గోదావరిఖని, జనంసాక్షి:** స్థానిక ప్రధాన కూరగాయల మార్కెట్‌లో పని చేస్తున్న హమాలీలకు కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఏఐటియుసి హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ పేర్కొన్నారు.గురువారం గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో హమాలీ వర్కర్స్ తో కలిసి ఆందోళన కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో పని చేస్తున్న హమాలీలకు కూలీ రేట్లు పెంచకుండా హెూల్ సేల్ వ్యాపారులు కాలయాపన చేస్తూ, హమాలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు.హమాలీలకు కూలీ రేట్లు పెంచాలని హెూల్ సేల్ వ్యాపారులకు, లేబర్ అధికారులకు వినతి పత్రాలు గత కొన్ని నెలల క్రితం ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నో సార్లు వీరికి కూలీ రేట్లు పెంచాలని వ్యాపారులతో మాట్లాడినప్పటికిని నిర్లక్ష్యం ధోరణి ని వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇట్టి కూలీ రేట్ల విషయంలో స్థానిక ఎమ్మెల్యే స్పందించి కూలీ రేట్ల పెంపుదలకు సహకరించాలని ఆయన కోరారు. హెూల్ సేల్ వ్యాపారులు తమ నిర్లక్ష్యాన్ని వీడి హమాలీ లకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు, లేనిచో ఏఐటియుసి ఆధ్వర్యంలో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ తాగునీటి సరఫరాలో యాజమాన్యం నిర్లక్ష్యం

### టీబీజీకెఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఆయిలి శ్రీనివాస్




**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 08 (జనంసాక్షి) :** గత వారం రోజులుగా నీటి సరఫరా సక్రమంగా లేక ఎనిమిదవ కాలనీ కార్మిక కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నాయని టీబీజీకెఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఆయిలి శ్రీనివాస్ పేర్కొన్నారు. మూడు రోజులు, నాలుగు రోజులకు ఒకసారి నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. సంబంధిత విభాగం టెక్నీషయన్స్ లేక రిటర్న్ వార్లలో మరియు పంపులు రిపేర్లు చేయలేక ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. టెక్నీషియన్ రిటైర్ అయి మూడు నెలలు అవుతున్న మరొక టెక్నీషియన్ నియమించకపోవడం వల్ల అనేక ఇబ్బందులు కలుగుతుందన్నారు. నేటి సరఫరాకు సంబంధించిన పైపులైన్లు మరియు పంపులు సమయానికి రిపేరు చేయలేకపోతున్నారని దీనివల్ల కార్మిక కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నాయని వెంటనే ఆర్జీ-2 యాజమాన్యం సివిల్ డిపార్టుమెంటుకు టెక్నీషియన్, వాల్వ్ ఆపరేటర్, పంప్ ఆపరేటర్ సిబ్బందిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కార్మిక కుటుంబాలకు పరిశుభ్రమైన నీటిని సరఫరా చేయాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు.

# అంతర్గాంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**రామగుండం, జనంసాక్షి:**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు అంతర్గాం లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూదరి సత్య గౌడ్.మడ్డి తిరుపతి గౌడ్. జూల లింగయ్య. మెహరాజ్. కొదురుపాక పవన్. బాలసాని గోపాల్ యాదవ్.పానగంటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి 56 వ జన్మదిన వేడుకలు



**బోయిన్ పల్లి నవంబర్ 8 (జనం సాక్షి )**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రం లో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి బాబు, మండల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొలాసిస్ ట్యాంకర్ ను పట్టుకున్న సీసీఎస్ పోలీసులు

**ముస్తాబాద్ నవంబర్8( జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామంలో ఆయిల్ ట్యాంకర్ లో ఉన్న లిక్విడ్ ను పశువుల ఫామ్ రైతులకు సరఫరా చేస్తుండగా కాపు కాసి ట్యాంకర్ ను పట్టుకున్న సీసీఎస్ పోలీసులు.మహారాష్ట్ర నుండి సిరిసిల్లకు సరఫరా చేస్తున్న ముఠా.గుట్టుచప్పుడు రాకుండ ఆయిల్ ట్యాంకర్ లో మొలాసిస్ లిక్విడ్ సరఫరా.ఆయిల్ టాంకర్ నెంబర్ ప్లేట్ అక్షరాలు తుడిసి వేత.ఏడాది పైగా నుండి సాగుతున్న ఇల్లీగల్ దందా.పాడి పశువులలో అధిక పాల ఉత్పత్తి కోసం వినియోగించే ఓ లిక్విడ్ తో వస్తున్న ట్యాంకర్ ను సీసీఎస్ పోలీసుల పట్టివేత.మొలాసిస్ కలిపినట్లుగా సరఫరా చేసిన వ్యకి తెలుపడంతో ఆయిల్ ట్యాంకర్ లో ఉన్న లిక్విడ్ ను పరిశీలించి ఎక్సైజ్, పశువుల అధికారులకు ట్యాంకర్ అప్పజెప్పిన సీసీఎస్ పోలీసులు.పశువులలో పాల ఉత్పత్తిని పెంచడానికి ఈ లిక్విడ్ ను పశువుల యజమానులకు సరఫరా చేస్తున్నట్లు తెలిపిన ట్యాంకర్ యాజమని.ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా మహారాష్ట్ర నుండి సిరిసిల్ల కు ఈ లిక్విడ్ ను ఏడాది నుండి సరఫరా చేస్తున్న ముఠా.స్వాధీనం చేసుకున్న ట్యాంకర్ ను పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసుకున్న ఎక్సైజ్, పశువైద్యాధికారులు.లిక్విడ్ షాంపిల్ ను సేకరించి ల్యాబ్ కు పంపిస్తామని తెలిపిన ఎక్సైజ్, పశువైద్యాధికారులు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాయికల్ నవంబర్ 8(జనం సాక్షి ):**శనివారం మధ్యాహ్నం 02:00 గంటల నుండి సాయంత్రం 05:00 వరకు అల్లిపూర్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును కావున అల్లిపూర్, కిష్టంపేట్, సింగరావుపేట్, శ్రీరాన్నగర్, కురుమ పల్లె గ్రామా లలో విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు. ఏ, ఈ తెలిపారు.

# గౌడ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గొల్లపల్లి రామా గౌడ్



**మల్లాపూర్ నవంబర్08 (జనంసాక్షి)**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గొల్లపల్లి రామా గౌడ్ ను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశు రామ్ గౌడ్ ప్రకటించారు శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన సంఘ సమావేశంలో ఈ మేరకు నిర్ణయించినట్లు ఆయన ప్రకటించి నియామక పత్రం అందించారు.రామా గౌడ్ గతంలో మల్లాపూర్ మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా, గౌడ సంఘ సభ్యులకు సేవలు అందించడంలో ముందున్నారని, ఆయన సేవలను రాష్ట్రస్థాయిలో ఉపయోగించుకోవాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా రామ గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చర్లపల్లి రాజేశ్వర్గౌడ్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెట్ల చంద్రం గౌడ్, కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు ఏపూరి శ్రీనివాస్ గౌడ్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, కోరుట్ల మండలాల అధ్యక్షులు బండి లింగస్వామి గౌడ్, నేరెళ్ల నాయకులు గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం




**మల్లాపూర్‌నవంబర్08(జనంసాక్షి)**మల్లాపూర్ మండలంలోని వాల్గొండ, వెంపల్లి, వెంకట్రావుపేట గ్రామాలలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ వంతడపుల పుష్పలత నర్సయ్య శుక్రవారం ప్రారబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వం క్వింటాల్లు ఏ గ్రేడ్ రకం ధాన్యానికి 2320/- కామన్ గ్రేడ్ ధాన్యానికి 2300/- చెల్లిస్తుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని తూకంవేసి మిల్లులకు రవాణా చేసిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.యం. దేవరాజ్, సి.సి.లు లక్ష్మీరాజం, రాజు, రైతు అధ్యక్షులు ఏలాల జలపతి రెడ్డి, ఆయా గ్రామాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వి.ఓ.ఏ. లు, కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.


## సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

మల్లాపూర్ మండల్ కేంద్ర భరతమాత కోడలి వద్ద ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు. మండలంలోని ప్రతి గ్రామం గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు సీఎం రేవంత్ రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పలత నర్సయ్య వైస్ చైర్మన్ నారాయణరెడ్డి,మండల అధ్యక్షులు లక్పతి రెడ్డి కార్యకర్తలు నాయకులు అభిమానులందరు పాల్గొన్నారు.....

# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు







**సిరిసిల్లలో**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు చేపట్టి అమలుపరుస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా సిరిసిల్లలోని గాంధీ చౌక్ లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్ని పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ సీనియర్ నాయకులు నాగుల సత్యానారాయణ గౌడ్, సంగీతం శ్రీనివాస్, సూరదేవరాజు, ఆకునూరి బాలరాజు, యేల్లే లక్ష్మీనారాయణ, కత్తెర దేవదాస్, వెల్మూల స్వరూప కాముని వనిత, మ్యాన ప్రసాద్. శంకర్, వేముల రవి, గుండ్లపల్లి గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

**గంభీరావుపేటలో**

గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిజన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా, నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి మాజీ ఎంపిటిసి పరుశరాములు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగి స్వామి సీనియర్ కాంగ్రెస్ నాయకులు లచ్చయ్య రాజు బాలకిషన్ లక్ష్మీనారాయణ మహమ్మద్ ఆజం నాంపల్లి బాలయ్య కోటలింగం బాలయ్య వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు పాప గారి రాజు గౌడ్ సంతోష్ గౌడ్ లచ్చయ్య మెడ భాస్కర్ రవి సత్యం అజ్మీర భాస్కర్ గుడికాడి కుమార్ శ్రీనివాస్ ఉదయ శంకర్ నల్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**వీణవంకలో..**

వీణవంక కాంగ్రెస్ పార్టీ వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం నిర్వహించారు. వీణవంక మండల కేంద్రంలో ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలోపుట్టి జెడ్పీటీసీగా తన రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి. “కులగణన”లాంటి నిర్ణయాల తో తెలంగాణ రాజకీయాల్లో తన మార్కు పాలన చూపిస్తూ సంవత్సర పాలనలో సంక్షేమం అభివృద్ధి రెండింటిని బొమ్మా బొరుసులా పరిగెత్తిస్తూ అవినీతిపై ఉక్కు పాదం మోపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ర భగవాన్ రెడ్డి.ఎండి సాహెబ్ హుస్సేన్.గంగాడి రాజిరెడ్డి.చిన్నాల ఐలయ్య యాదవ్.గంగాడి తిరుపతిరెడ్డి.ఎక్కేటి రఘుపాల్ రెడ్డి.నల్ల కొండల్ రెడ్డి.శ్రీపతి రెడ్డి.గూటం సమ్మిరెడ్డి .జైపాల్ రెడ్డి.పర్లపల్లి రమేష్.పైడి కుమార్.ఎండి రషీద్.అడిగొప్పుల సంపత్.నసీరుద్దీన్.కొమురెల్లి.అనిల్ రెడ్డి.హరీష్ రెడ్డి.ఉపేందర్ రెడ్డి. మల్లారెడ్డి.ప్రసాద్.పత్తి సమ్మిరెడ్డి.ఆలే మధుసూదన్.గట్టయ్య.మోహన్ రెడ్డి. వెంకన్న తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పిట్లంలో..**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.మండల అధ్యక్షుడు జంబిగే హన్మండ్లు,పార్టీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పలువురు కార్యకర్తలు,నాయకులు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు అడ్వకేట్ రాంరెడ్డి,జొన్న మోహన్ రెడ్డి,కృష్ణా రెడ్డి,మురళీధర్ గౌడ్,ఒంటరి శపథం రెడ్డి,బొడ్ల రాజు,శివకుమార్,శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రెడ్డి,ఇమ్రోజ్,చంద్ర శేఖర్,మోయిన్,హన్మంతు రావ్,అశోక్,జనార్ధన్,అఫ్రోజ్,రవి,బాల్ రాజ్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**పెద్ద కొడప్గల్‌లో**

మండల కేంద్రంలో శుక్రవారం జుక్కల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ సౌదాగర్ అరవింద్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సీఎం కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంత్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు విఠల్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఇందిరమ్మ, లాడెన్, హైమద్, అజిం, సయ్యద్ రఫిక్, రవి, తదితరులు పాల్గొన్నారు. బాలుర వసతి గృహంలో సీఎం పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థులకు నోట్ బుక్కులను, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి, మల్లప్ప పటేల్, మొగులాగౌడ్, బస్వరాజ్ దేశాయ్, చాంద్ పాషా, శంకర్, రషీద్ ఉన్నారు.

**నాగిరెడ్డిపేట్‌లో**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నాగిరెడ్డిపేట్ మండలం కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేకు కట్ చేసి ఒకరికి ఒకరు మిఠాయి తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రమశిక్షణ కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి,తాండూర్ సోసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు రెడ్డి,ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్,నాయకులు నరసింహారెడ్డి,హనుమంత్ రెడ్డి,రవీందర్ రెడ్డి,మధు,హిమం, శివకుమార్,సంజీవులు, ఫారుక్,సురేందర్ గౌడ్,ఖలీమ్,గణేష్, మసూద్,శ్రీనివాస్ గౌడ్,సాయ గౌడ్,గోపాల్,హైమద్, శ్రీరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ఏర్గట్లలో**

మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుతూ ఘనంగా నిర్వహించు కున్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్,ఆడెం గంగా ప్రసాద్, బద్దం లింగారెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేండ్ల రాజారెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఎడపల్లిలో**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎడపల్లి, బోధన్, సాలూర మండలాలలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఎడపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకులు బంజ కామప్ప, బొబ్బిలి శ్రీనివాస్, యాసాడ రాజ్ కుమార్, మనోజ్, బర్దిపూర్ అశోక్, స్వామి గౌడ్, సుదర్శన్, ప్రసాద్, రత్నాకర్ రెడ్డి, నవీన్, జెసిబి ప్రతాప్ రెడ్డి లు ఆసుపత్రిలో రోగులకు, పాఠశాల విద్యార్థులకు బిస్కెట్లు, పండ్లను పంపిణీశారు. బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేకును కోయడంతో పాటు టపాకాయలు కాల్చారు.పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పాషా, టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, తలారి నవీన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. సాలూరలో సహకార సంఘం చైర్మన్ ఆల్లె జనార్ధన్, నాయకులు ఆల్లె రమేష్, సొక్కం రవి కేజీ గంగారం పాటు మండలంలోని హున్స గ్రామంలో కేకు కట్ చేయడంతో పాటు సోమేశ్వర్ ఆలయం వద్ద కేక్ కటింగ్ నిర్వహించి అనంతరం పాఠశాలలో పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంధర్న రవి, బోధన్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మిశంకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్, శివకుమార్ నాని, శివ కుమార్,ప్రకాష్, నాయకులు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కామ్రేడ్ డివికె స్మారక విగ్రహావిష్కరణ సభను జయప్రదం చేయండి

**బోధన్, నవంబర్ 8 ( జనంసాక్షి ) :**

భారత విప్లవోద్యమ కమ్యూనిస్టు యోధుడు, ప్రజాపంథా మార్గదర్శకుడు అమరుడు కామ్రేడ్ డివికె స్మారక విగ్రహావిష్కరణ ఆర్మూర్ లో జరిగే సభను జయప్రదం చేయాలని సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం బోధన్ పట్టణంలో గల తాలూకా రైస్ మిల్ అసోసియేషన్ భవన్ లో ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశంలో బి మల్లేష్ మాట్లాడుతూ కామ్రేడ్ డివికె నక్సల్బరీ మొదటి తరానికి చెందిన భారత విప్లవోద్యమం సృష్టించుకున్న అరుదైన కమ్యూనిస్టు విప్లవకారుడు అని విప్లవ కమ్యూనిస్టు ఆశయాల కోసం చివరి శ్వాస దాకా అవిశ్రాంతంగా పనిచేసిన విప్లవ యోధుడు అని కొనియాడారు. మార్క్సిజం పిడివాదము కాదని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా భారత విప్లవోద్యమానికి మార్క్సిస్టాన్ని అనుభవించిన భారత తాత్విక వేత్త అని అతివాదము మితవాదము విప్లవోద్యమానికి నష్టకరమని ప్రజలే చరిత్ర నిర్మాతలు అని ప్రజాపంతనే భారత విప్లవోద్యమానికి మార్గం అని దిశ నిర్దేశం చేసిన విప్లవ దిక్సూచి కామ్రేడ్ డివికే అని మన భారత దేశంలో విప్లవోద్యమ పురోగతికి ప్రజాపంథానే సరియైన మార్గమని విప్లవోద్యమానికి నూతన పోరాట మార్గాన్ని అందించిన గొప్ప వీర యోధుడు కామ్రేడ్ డీవీకే అని తెలిపారు.కామ్రేడ్ డివికే ఆశయాల స్మారకార్థం విగ్రహ నిర్మాణం ఆర్మూర్ పట్టణంలోని కామ్రేడ్ కుమార్ నారాయణ భవన్ మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యాలయం ఆవరణలో నేడు జరిగే విగ్రహావిష్కరణ సభకు పార్టీ శ్రేణులు, విప్లవాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బి. మల్లేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి పడాల శంకర్, బి. నాగమణి, బీపాషా బేగం, ఇర్షద్, బి. సాయిలు, పోశెట్టి, ఎల్. గంగామణి, దేవుబాయ్,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రారంభోత్సవం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామంలో ఐదు రోజులపాటు రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఏర్పాట్లను గౌడ సంఘం నాయకులతో కలిసి మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు రవీందర్ గౌడ్, రామ గౌడ్, లకు పలు సూచనలు చేశారు. గత ఆరేండ్లుగా ఆలయ నిర్మాణం కోసం గ్రామస్తుల సహకారంతో గౌడ సంఘం నాయకులు వారి కుల సభ్యుల సహకారంతో సుమారు 80 లక్షలతో గుడి నిర్మాణం చేశారు అయితే 9 నుండి 13వ వరకు ఐదు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు చివరి రోజు అమ్మవారికి బలి, శాంతి పూజలు, ఉంటాయని వివరించారు. అందుకు నిర్మాణం కు సంబంధించి పై కుల పెద్దలకు మాజీ జెడ్పిటిసి పలు సూచనలు చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి గ్రామస్తుల సహకారం ఉంటుందని తాము కూడా కార్యక్రమాల్లో పాల్గొంటామని వారికి హామీ ఇచ్చారు.